# స్నిగ్ధ కుసుమం

కవితల సంపుటి



## సిరి వడ్డే

**Snigdhakusumam**
(3000 Dwipada Kavitha Samputi)

by
**Siri Vadday**

First Edition: December, 2017

© Author

For Copies & Address :
**Siri Vadday**
17, EVANS WAY
SAWSTON, CAMBRIDGE
CB22 3BX
United Kingdom.

Copies: 200

Book Price : Rs. 150/-

Book Publishing Works:
**JV Publications**
jyothivalaboju@gmail.com

Cover Photo Credit:
**Komal Valli Vadday**

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

*for Copies:*
**Jyothivalaboju**
Phone: 80963 10140

& All Major Book Shops

# స్నిగ్ధకౌముది

## (3000 ద్విపాద కవితల సంపుటి)

1. అమ్మ పలుకునేగా..!
ఆది స్వరంగా నే విన్నది..!!

2. దేవుడికి మరో పేరుందా..!
నేను నాన్ననే పిలుస్తానే..!!

3. మువ్వలు ముడిచాయి..!
మౌనాలు మ్రోగగానే..!!

4. ఓడిపోతూనే ఉంటుంది..!
మరణపరీక్షలో మాత్రం నెగ్గలేనంటూ... జీవితం..!!

5. సిరిమువ్వలకు గురువెవ్వరో..!
గుండెను చీల్చేసినా రవళించేలా సంగీతశిక్షణనిస్తూ..!!

6. నిరంతరవాహినినే..!
మోదాన్నీ, ఖేదాన్ని ప్రవాహంగా మలుచుకుంటూ..!!

7. ఉలిక్కిపడుతున్న మనసు..!
ఈడబిడ్డ 'ఆడ'బిడ్డై వెళ్ళిపోక తప్పదని తలచిన ప్రతిసారీ..!!

8. ఇంకా ఎన్నాళ్ళో..!
ఏకాంతంలోనూ నీ జ్ఞాపకాలనే వెంటపంపడం..!!

39. నిశ్శబ్దపోరాటం నాది..!
గాయాల్ని, హేయాల్ని దాచుకున్న మది మడతలను విప్పుకుంటూ...!!

40. గడ్డ కట్టిన ప్రేమ..!
నీ జ్ఞాపకాలలో కరిగిపోతూ..!!

41. మణిమాలిక..!
మదిని మీటే అక్షరగీతిక..!!

42. కంటిపై కునుకెక్కడిదీ..!
మన బంధాలన్నీ జ్ఞాపకాలుగానే మిగిలిపోతుంటే..!!

43. అన్వేషణ సాగిస్తున్నా..!
నా(నీ)లోని నాకై ..!!

44. విజేతనై నిలవాలనుంది..!
అణగారని మదికోరికలపై సంగ్రామాన్ని సాగించి..!!

45. ఓ నలిగిన జ్ఞాపకం..!
గతకాలపు దొంతరలనుండి జారిపడుతూ..!!

46. ఛిద్రమైన చిత్తం..!
మధురోహల పునాదులను నువ్వు పెకలిస్తుంటే..!!

47. ఇంకా ఎన్నాళ్ళో..!
గుండెల్లోనే నిను గుట్టుగా దాచుకోవడం..!!

48. గతం చేసిన గాయం..!
గొప్ప గుణపాఠాన్ని నేర్పిస్తూ..!!

99. గతమే ఆవృతమౌతోంది..!
నాలో నేనే జాగృతమౌదామని అనుకుంటుంటే..!!

100. అనురాగ సౌధాన్ని నిర్మిస్తున్నా..!
మమతల చలువరాళ్ళను పరుచుకుంటూ..!!

101. కళ్ళు చెమరిస్తున్నాయి..!
ఏ గాఢస్పర్శ గుండెను తడిమిందో..!!

102. ఒక చిన్ని అనురాగ స్పర్శ..!
వేవేల మమతల వీణియలను మీటుతూ..!!

103. ఆశల సౌధాలనే నిర్మించుకున్నా..!
అడియాసల పునాదులు సాక్షిగా..!!

104. విరామమెరుగని వింతలే..!
నరుని నటనలు, విధాత ఘటనలు..!!

105. ఆశలదీపాలు ఎన్నెన్నో..!
కలల గూటిలో మిణుకు మిణుకుమంటూ..!!

106. జీవితసారం ఇంతేనేమో..!
సాఫీగాను సాగనివ్వదు...సూఫీగాను ఉండనివ్వదు..!!

107. మహాత్ముని కలెప్పటికి నెరవేరునో..!
పట్టపగలే స్త్రీ స్వేచ్ఛను హరించే స్వచ్ఛ భారతంలో..!!

108. అసంపూర్ణ చిత్రమే జీవితం..!
కాలపు కేన్వాసుపై ఆశ నిరాశల రంగులను దిద్దుకుంటూ..!!

189. హృదయమే చదవగలదేమో..!
కన్నీటితో వ్రాసుకున్న నా ప్రేమకథను..!!

190. అంతర్జాలం ఒక మాయాజాలమే..!
మరోప్రపంచంలోకి మనల్ని నెట్టేస్తూ..!!

191. మౌనాన్ని వీడుతోంది నిశ్శబ్దం..!
నీతో తనివితీరా ముచ్చట్లాడేందుకై..!!

192. నిర్దయగానే గడిచిపోతున్నాయి..!
నీ నిరీక్షణలో జాలిలేని కల్పాలెన్నో..!!

193. ఎగిసిపడుతున్న మనసు..!
ఆటుపోట్లకు గురైన ప్రేమసంద్రాన్ని తలపిస్తూ..!!

194. వేణువై శ్వాసించాలని ఉంది..!
నువ్వు గాంధర్వమై ఊపిరిలూదగానే..!!

195. తుమ్మెదలై వాలతాయి కుర్రకారు చూపులు..!
కన్నెపిల్ల వయస్సు విరులై విచ్చుకోగానే..!!

196. నీ ప్రేమసుమాలనే ఏరుకుంటున్నా..!
నువ్వెంతగా ఎదలో ముళ్ళనేదించిపోయినా..!!

197. కుములుతున్నాయి కోర్కెలన్నీ..!
ఊరడించే జ్ఞాపకమైనా వదలకుండా నువ్వెళ్ళిపోయావనే..!!

198. తొలిపేజీలో జననం, తుదిపేజీలో మరణం విరించి విరచితం..!
మనం వ్రాసుకోవలసినవే జీవిత పుస్తకంలోని మిగిలిన పేజీలన్నీ..!!

229. తుదిమెరుగులను దిద్దుకుంటున్నా..!
మదిగోడలపై ముద్రించుకున్న నీ చిత్రానికి..!!

230. జాలిగా పలకరిస్తున్నాయి..!
చరితగానే మిగిలిపోయిన గతవైభవపు చిహ్నాలు..!!

231. కవులంతా కర్తవ్యాన్ని మరిచినట్లున్నారు..!
నీ యవ్వనపు సొగసులను పొగిడే ధ్యాసలో పడి..!!

232. యవ్వనపు కోయిల..!
చిలిపి కలల కొమ్మల్లో ఊయలలూగుతూ..!!

233. యవ్వనం మౌనవిస్తోంది..!
భావాలేవో బంధిస్తుంటే..!!

234. చెల్లిస్తూనే ఉన్నా కన్నీటి రుసుమును..!
హృదయాన్ని నీకు తాకట్టుపెట్టిన నేరానికి..!!

235. విరబూస్తోంది వసంతగానం..!
కాలపు కోయిల గళాన జీవనగీతమై..!!

236. ప్రతిబింబించాలని ఉంది..!
నీకై దాచిపెట్టుకున్న ప్రేమ క్షణాలన్నిటా..!!

237. తుషార వజ్రాలదెంత సోయగమో..!
గరికపూలను కూడా అలంకరిస్తూ..!!

238. వచనమై ఒదిగిపోతున్నా..!
మనసుకి భావాక్షరాలతో బాహ్యరూపాన్ని అద్దుకుంటూ..!!

259. నీ రాకతో ప్రవేశిస్తోంది..!
నేను పారేసుకున్న పసితనం..!!

260. కళ్ళారా చూసుకుంటున్నా..!
చెలి(మి) రూపంతో నడిచే నాప్రాణాన్ని..!!

261. పిల్లగాలికి ఎంత గర్వమో..!
చెలి కురులను తాకుతోందని..!!

262. గుర్తుచేస్తుంటాయి చేజారిపోయిన బాల్యాన్ని..!
లేతకాయల్ని చిదిమినపుడల్లా పాలుగారుతూ..!!

263. రెప్పల మాటున దాచి ఉంచాను..!
కన్నుల్లో వెలిగే చెలికాని రూపాన్ని..!!

264. విస్మయం దేనికో..!
కలవని భూమ్యాకాశాలే మన మనసులని తెలిసి కూడా..!!

265. నీ ప్రేమ సముద్రమే..!
నీ కోపం ప్రళయమైనా..!!

266. మౌనానికే కాదు..!
బంధానికి కూడా భాష ఉండదు..!!

267. ఈర్ష్య పుట్టిస్తున్నాయి..!
సొట్టబుగ్గలతో ఊసులాడుతూ చెలి ముంగురులు..!!

268. వెలుగు పుష్పాలే..!
నీ కన్నుల్లో వెలిగే దివ్వెలు..!!

319. ఆశలన్నీ గగనపు సుమాలే..!
అందకుండా చోద్యం చూస్తూ..!!

320. మనోక్షేత్రమంతా ఆశల అంకురాలే..!
స్వేదంతో సేద్యంచేసే రైతన్నలకు..!!

321. ఒంటరిగా దాటలేకున్నా..!
వియోగాలు అడుగడుగునా ముంచేసే జీవితవైతరణిని..!!

322. రాళ్ళూ ముళ్ళూ ఐతేనేం..!
దారిపొడవునా ఆర్తిగా హత్తుకున్నాయిగా..!!

323. వీడని వేదనల ము(సు)డులే..!
నిరాశల రెక్కలను విప్పుకుంటూ..!!

324. నిజం..!
నిరాడంబరంగా వెలుగులు చిమ్మే దీపం..!!

325. తొలిముద్దు స్పర్శలే..!
తడియారని నీ తలపుల తాకిడులు..!!

326. అపూర్వ చింతామణివే..!
అర్థంకాని ప్రశ్నలేస్తూ, నను వేధిస్తూ..!!

327. మనం మనలాగే ఉందామా..!
అరువు తెచ్చుకున్న మనస్సునొదిలేసి..!!

328. ఆశలన్నీ కొలువు తీరుతున్నాయి..!
ఊహావేదికపై సంబరాలు చేసుకోడానికేమో..!!

379. జ్ఞాపకాల తివాచీనే పరుస్తున్నా..!
కాలం పరచిన తిన్నెలపై..!!

380. ఒంటరిపక్షినై విలవిలలాడుతున్నా..!
నీ జ్ఞాపకాల హోరుగాలికి చిక్కి..!!

381. కలల వీణలేవో జోలలు పాడుతున్నాయి..!
కలవరాలే ఎద సవ్వడిలో సంగీతమాలపిస్తుంటే..!!

382. పరువానికి పదనిసలే..!
నీ కొంటెచూపులతో గారడీలేవో చేస్తుంటే..!!

383. రాలిపోయే స్వప్నసుమాలెన్నో..!
మోడువారిన బతుకుతోటలో..!!

384. రాజుకుంటూనే ఉన్నాయి..!
జ్ఞాపకాల నిప్పురవ్వలు గతాన్నెంతగా కాల్చేస్తున్నా..!!

385. క్షణికమే సప్తవర్ణచాపం..!
నా కంట కరిగిపోయే నీస్వప్నాల్లా..!!

386. కన్నీళ్ళలో నానిపోతావేం..!
కనుపాపలో ఒదిగిపోతావనుకుంటే.!!

387. దిగాలు పడుతోంది..!
దగాపడ్డ హృదయం ప్రేమమైకంలో పడి మ(గ)తి తప్పగానే..!!

388. నల్లకలువలై సుమిస్తున్నాయి..!
సంతోషాల కొలనులోని ఎద చక్షువులు..!!

419. నా వ్యసనమే నీవు..!
మార్చుకోలేని అలవాటుగా మారిపోతూ..!!

420. వెదుక్కుంటూనే ఉన్నా..!
తప్పిపోయిన నా బాల్యపు దారి(బాట)కై..!!

421. వలపుబీజం చల్లిపోయావుగా..!
వేచి చూస్తూనే ఉన్నా ప్రేమమొలకలకై..!!

422. నిరాశల పాయలై ప్రవహిస్తున్నాయి..!
పొంగిపొరలుతూ జ్ఞాపకాల నదులు..!!

423. సడిచేయకుంది ఏకాంతం..!
గతం, వర్తమానాల మధ్య చిక్కిపోతూ..!!

424. ఇన్ని పూజలెందుకో..!
ప్రత్యక్షదైవాలను విడనాడి కనిపించని దేవుళ్ళకై..!!

425. నీలో నేను, నాలో నీవు..!
ఈ అద్వైతం అమరమే కదూ..!!

426. వేలకొద్దీ గురుతులే..!
గతాలను స్మరించుకుంటుంటే..!!

427. జ్ఞాపకాల సీతాకోకచిలుకలు..!
బాల్యపు వీధుల్లోకి పరుగులు తీయిస్తూ..!!

428. గుండె దోసిట పట్టలేకున్నా..!
నువ్వు ఇచ్చిన ప్రేమకానుకను..!!

489. సర్దుకుపోవడం నేర్చుకున్నాను..!
దూరమైన ప్రాణబంధాన్ని శ్వాసగా నింపుకుంటూ..!!

490. కొంటెచూపులను విసిరేయకలా..!
అందుకున్నాగా నీ తలపుల సందేశాలను..!!

491. మనసుకు స్వచ్ఛత కలుగుతోంది..!
నెమలీకల నెయ్యాల ఊసులేవో పసిచేతులతో మదిని నిమరగానే..!!

492. గుండె భారమయ్యింది..!
అమ్మ వ్రాసిన లేఖనందుకోగానే...కన్నీటితో లిఖించి పంపినందుకేమో..!!

493. చీకటి కన్నెకి సిగ్గెక్కువే..!
తూరుపు తలుపు ప్రక్కనే దాక్కునుంటుంది సూరీడు వెళ్ళేవరకు..!!

494. కలం కన్నీరు కారుస్తోంది..!
నవరసాల భావసంద్రాన్ని వదిలి విరహసంద్రంలోనే కొందరు
ఈదులాడిస్తుంటే..!!

495. మౌనాల మేనాలో వేచి ఉన్నా..!
నీ పలుకులే బోయీలై ఊరేగిస్తాయనే..!!

496. పసిపాపలై ఒదిగిపోతున్నాయి కలలన్నీ..!
కనుపాపవై నువ్వు లాలించగానే..!!

497. నీ సరాగాల గానాలకేమో..!
మది విరహవీణియలనే మీటుతోంది..!!

498. ఇల్లంతా మంజీరాలు మ్రోగుతున్నాయి..!
చిట్టితల్లి కేరింతలతో ఆడుకుంటునట్లుంది..!!

618. గాయాల ప్రవాహాలెన్నో..!
చెక్కిలిపై జారిపోతూ..!!

619. కళ్ళేమో కలలు కనే రహస్యాన్ని కనిపెట్టేసాయి..!
మనసేమో సాకారం చేసుకునే విద్యను పసిగట్టేసింది..!!

620. ఏ'మార్చటం'..!
నువ్వు పరిచయించిన పదమే జీవితానికి..!!

621. గుండె చేజారిపోయింది..!
వంచనను సైతం ప్రేమనుకుని మోసపోయేంతగా..!!

622. జ్ఞాపకాల్లోకి తొంగిచూస్తున్నా..!
మెరుపులా మెరిసి మాయమైన మన గతాన్ని స్పృశిస్తూ..!!

623. ఊహల కట్టడాలే నిర్మిస్తున్నా..!
అనుభూతుల శిఖరమంచున మెరుపునౌతూ..!!

624. ప(పు)లకరిస్తోంది బాల్యం..!
పున్నమినవ్వుల మెరుపులతో..!!

625. కన్నీటి చెలమలు ఎండిపోతున్నాయి..!
ఆత్మఘోషను, కంఠశోషను మిగులుస్తూ..!!

626. నిను తాకిన క్షణాలు..!
కన్నులలో జ్యోతులుగా మారేవే..!!

627. నువ్వు సంధిస్తూనే ఉంటావు..!
వెతలు నింపే అస్త్రాలను..!!

808. తప్పేగా నీదీ నాదీ..!
మనం ఇద్దరమై కనిపించడం..!!

809. మనసు పొరల్ని త్రవ్వుకుంటున్నా..!
నిదురిస్తున్న గతాన్ని తట్టిలేపాలనే..!

810. స్వాగతించక తప్పదేమో..!
దశాలీల శకాన్ని, భ్రూణహత్యలను ఆపకుంటే..!!

811. స్వేచ్ఛగా తిరగొచ్చులే ఆడబిడ్డలు, కీకారణ్యంలోనైనా..!
మానవ మృగారణ్యంలో మసలటం అలవాటయ్యిందిగా..!!

812. పదం పరవశిస్తోంది..!
పల్లవితో పాటల తివాచీని పరవగానే..!!

813. కన్నీటి దరువులే మోగుతున్నాయి..!
నమ్మబలికిన నువ్వు నట్టింటముంచిపోగానే..!!

814. తనంతేలే..!
ఎడ్డెమంటే, తెడ్డెమంటూ..!!

815. ప్రాణం పల్లవిస్తోంది..!
హృదయాన్ని మీటుతూ..!!

816. జీవనసంగీతం..!
అపస్వరాలనే పలుకుతూ..!!

817. చైత్రం పల్లవిస్తోంది..!
ఋతురాగాల స్వరాలాపనలతో..!!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Snigdha+Kusumam**

* * *